SANKAR FOUNDATION

# కళ్ళు ప్రకృతి యొక్క అద్భుతమైన సృష్టి,
# మన కళ్ళు మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని చూపించే సాధనం

**మనకళ్ళు తమ విధిని సక్రమంగా నిర్వర్తించాలంటే వాటికి సక్రమమైన పోషణ ఉండాలి.**
**ముందు జాగ్రత్త చర్యలు పాటించటం, అవసరమైన విధంగా చికిత్స చేయించడం కూడా ముఖ్యమైన పని.**



## భారతదేశంలో అంధత్వానికి మూలకారణం కాటరాక్ట్ (శుక్లాలు)





లక్షణాలు :- క్రమంగా కంటి చూపు కోల్పోవడం కంటిలో నల్లనిభాగం తెల్లగా మారటం, నొప్పి లేకపోవడం.
చికిత్స :- మందగిస్తున్న కంటిపొరలను ఇంట్రా ఆక్యులర్ లెన్స్ ద్వారా మార్చటం ద్వారానే కంటి చూపు చక్కగ ఉండేలా చూడగలము. ఇది చాలా తేలికైనది.



## గ్లూకోమానే సాధారణ వాడకంలో కళ్ళు మసకబారడం అంటారు.
## ఇది కంటి చూపుకు చాలా ప్రమాదం. సాధారణంగా 40 సం॥ పైన వారికి వస్తుంది.



లక్షణాలు :- వెలుగురేఖ చుట్టూ రంగు రేఖలు కనిపించటం,కంటి నొప్పి, తలనొప్పి,చూపు మందగించటం
చికిత్స :- కంటి వైద్యులు సూచించినట్లుగా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాలి. ఈజాగ్రత్తలు జీవితాంతం తీసుకోవాలి. తగిన మందులు వాడాలి.



## దృష్టిలోపం గురించి పంటించుకోకపోతే
## కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉంది




దృష్టిలోపం నాలుగు రకాలు :- 1. హ్రాస్వ దృష్టి 2. దీర్ఘదృష్టి 3. అస్టిగ్మాటిజం 4. సమీప వస్తువులను స్పష్టంగా చూడలేకపోవడం
చికిత్స :- దీన్ని పూర్తిగా నివారించలేం. ముందుగా గుర్తించి తగిన నివారణ చర్యలు తీసుకొంటే ఇబ్బందులు ఉండవు. తగిన కళ్ళ అద్దాలు ఉపయోగించాలి.



## చక్కెర వ్యాధితో బాధపడేవారికి వచ్చే కంటి చూపు లోపం రెటీనాను దెబ్బతీస్తుంది



లక్షణాలు :- మొదట్లో నొప్పి.ఇతర లక్షణాలు ఉండవు. తరువాత చూపు అలికినట్లు మారుతుంది. నల్లగీతలు కనిపిస్తాయి
చికిత్స :- చక్కెర వ్యాధిగ్రస్తులు రక్తంలో చక్కెర శాతాన్ని నియంత్రణలో ఉంచుకోవాలి. కంటి వైద్యుని సంప్రదించాలి.



## కంటి చూపు ముందుభాగాన్ని కప్పి ఉంచే పారదర్శక పొరను కార్నియ అంటారు,
## ఇది మసకబారితే చూపు తీవ్రంగా తగ్గుతుంది.





లక్షణాలు :- కళ్ళు నీరు కారటం, పుసికారటం, ఎర్రబారటం, పొడిబారటం,
చికిత్స :- తక్షణమే వైద్యుని సంప్రదించి, కార్నియా సమస్యలు పరిష్కరించుకోవాలి.

SANKAR FOUNDATION
Committed to the Community



## శరీరంలో విటమిన్ "ఏ" లోపిస్తే అనేక వ్యాధులు వస్తాయి. చికిత్స లేకపోతే పిల్లల్లో పూర్తి అంధత్వానికి దారితీసే ప్రమాదం ఉంది.



లక్షణాలు :- పిల్లల్లో కళ్ళు ఎండిపోయి, పాలిపోయినట్లు ఉంటాయి.
రాత్రుల్లోనూ, కాంతి తక్కువ ఉన్నప్పుడు సరిగ్గా చూడలేకపోవడం
చికిత్స :- పిల్లలకు, తల్లులకు విటమిన్ -ఎ ప్రోఫైలాక్సిస్ మందు ఇప్పించాలి.
ఆకు కూరలు, పండ్లు, కేరట్ ,పాలు, చేపలు తినాలి.



## కళ్ళ కలక వర్షాకాలం ప్రారంభంలో వస్తుంది



లక్షణాలు :- కనుగుడ్లు ఎర్రబడటం, నీరుకారటం కళ్ళ నుంచి వచ్చే పుసి పచ్చగా ఉంటుంది
చికిత్స :- కళ్ళను చల్లని నీటితో శుభ్రంగా చేసుకోవాలి. వైద్యుడిని సంప్రదించకుండా స్వంత చికిత్స చేయరాదు.



## ట్రకోమా ఒక రకమైన ఇన్ఫెక్షన్, ఇది కంటి పొరకు వస్తుంది



లక్షణాలు :- కళ్ళల్లో ఇసుక పడినట్లు అనిపిస్తుంది, గుడ్లపై కురుపులు వస్తాయి, కనుబొమ్మలు లోపలికి ముడుచుకు పోతాయి.
చికిత్స :- వ్యక్తిగత పారిశుధ్యం,తరచు మొహం కడుక్కోవాలి,
వైద్యుడి, సలహా మేరకు కంటికి యాంటిబయాటిక్ లేపనం రాయాలి.



## మెల్లకన్ను సాధారణంగా బాల్యంలో వస్తుంది.



లక్షణాలు :-వీరు ఒక కన్నుతో చూసే ప్రయత్నం చేస్తారు. తద్వారా వస్తువును స్పష్టంగా గుర్తించలేరు.
చికిత్స :- బాల్యంలోనే గుర్తిస్తే సరిగా పరిష్కరించవచ్చు , దీర్ఘకాలంగా బాధపడే వారికి శస్త్ర చికిత్స అవసరం.



## కళ్ళలో రకరకాల నలకలు పడుతుంటాయి, కంటి చూపును కూడా ఇబ్బంది పెడతాయి బయటకు రావు



చికిత్స :- కంటిని నలుపరాదు. నీటితో శుభ్రం చేయాలి.
నలకలు తేలికైన పద్ధతిలో బయటకు రాకపోతే వైద్యుని సంప్రదించాలి.



## తక్కువ చూపు అంటే పాక్షిక చూపు.



లక్షణాలు :- పుట్టుక తో వచ్చే సమస్య,చక్కెర వ్యాధి ఉన్నవారికి వచ్చు రెటీనాలో లోపాలు ఉంటే ఇటువంటి పరిస్థితి రావచ్చు.
చికిత్స :- పాక్షిక దృష్టి లోపాన్ని సవరించే కళ్ళ అద్దాలు ధరించాలి.



